తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
18 జూన్ 2026
పేజీలు : 08





# సర్కారు విద్యకు సరైనా దిశ

### ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభం

### విద్యార్థులతో కలిసి బ్రేక్ఫాస్ట్ చేసిన సీఎం, ప్రజాప్రతినిధులు

- 27 లక్షల ప్రభుత్వ విద్యార్థులకు అంకితం
- ప్రతి నియోజకవర్గంలో ఒక్క తెలంగాణ పబ్లిక్ స్కూల్ లక్ష్యం
- విద్యారంగంలో దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం: సీఎం రేవంత్
- ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసి వికాసం వైపుద
- హెలిప్యాడ్ నుంచి టీపీఎస్ వద్దకు బస్సులో వచ్చిన సీఎం
- ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను గౌరవ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలతో మాట్లాడిన అనంతరం విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. ప్రీ-ప్రైమరీ విభాగాలు, లైబ్రరీ, తరగతి గదులు, ఇన్నోవేషన్ ల్యాబ్, ఫిజిక్స్, బాటనీ, కెమిస్ట్రీ ల్యాబులు, డాన్స్, మ్యూజిక్ రూమ్‌లను సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు. స్కూల్ ఆవరణలో మొక్క నాటిన సీఎం ఫుట్‌బాల్ గ్రౌండ్‌ను సందర్శించి విద్యార్థులతో కాసేపు ఫుట్‌బాల్ ఆడారు.

ఇబ్రహీంపట్నం, జూన్ 17 (జనం సాక్షి):

2







## ఎస్ఐఆర్‌పై అవగాహన ప్రజల చైతన్యానికి నాంది

- ఓటును పరిరక్షించుకోవడం అందరి బాధ్యత
- ఓటరు జాబితా సవరణపై 2కే రన్ కు విశేష స్పందన
- ధారూర్ తహశీల్దార్ షాజిదాబేగం

ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు అని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్గా నమోదు చేసుకోవాలని ధారూర్ తహశీల్దార్ షాజిదా బేగం పిలుపునిచ్చారు. ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ సర్ 2026 కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన 2కే రన్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఉదయం 8 గంటలకు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన 2కే రన్ తాండూర్ హైదరాబాద్ ప్రధాన రహదారి మీదుగా కోటిపల్లి ఎక్స్ రోడ్ వద్ద ముగిసింది.

- ధారూర్ జూన్ 17(జనం సాక్షి)

లోపలి పేజీలో

## అబద్ధాలతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్

- అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్న అంజయ్య యాదవ్
- మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదును పూర్తి చేయాలి
- షాద్ నగర్ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్





## అందుబాటులోకి ఆధునిక మార్కెట్ యార్డు

- వ్యాపారులకు ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కారానికి కృషి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.

2


## అధికారుల తప్పిదమా..? నాయకుల అతి ఉత్సాహమా..?

### దళిత సర్పంచునని అవమానిస్తున్నారా..?

- ప్రోటోకాల్ వివాదంపై కొందుర్గు సర్పంచ్ ఆవేదన
- బ్రిడ్జి శిలాఫలకంపై సర్పంచ్ పేరు కూడా చేర్చలేదు
- జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలి

2





# సర్కారు విద్యకు సరికొత్త దిశ



అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఆరుట్లలో ప్రారంభమైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ కేవలం ఒక గ్రామానికి మాత్రమే కాదని, రాష్ట్రంలోని 27 లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరికీ అంకితమని పేర్కొన్నారు. తెలంగాణ భవిష్యత్ అద్దాల మేడల్లోనో రంగుల గోడల్లోనో కాదని, తరగతి గదుల్లోనే ఉందని సంపూర్ణ విశ్వాసంతో విద్యా రంగంలో సంస్కరణలు చేపడుతున్నామని తెలిపారు. విద్యా కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో ఇప్పటికే 1,814 మంది విద్యార్థులు చేరడం సంతోషకరమని, ఒక ప్రభుత్వ పాఠశాలకు 'నో అడ్మిషన్' బోర్డు పెట్టాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ విద్యపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. మట్టిలోని మాణిక్యాలను వెలికితీయడానికి ప్రభుత్వ పాఠశాలలను పునరుద్ధరిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారే ఎన్నో ఉన్నత స్థానాలకు చేరుకున్నారని గుర్తు చేశారు.

మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు ప్రభుత్వ పాఠశాలలో చదివారని, తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ముఖ్యమంత్రి స్థాయికి చేరానని పేర్కొన్న ముఖ్యమంత్రి, విద్యార్థులు విద్యలో రాణించి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులుగా ఎదిగి తల్లిదండ్రుల ఆత్మగౌరవం కాపాడాలని పిలుపునిచ్చారు. విధ్వంసమైన విద్యా వ్యవస్థను వికాసం వైపు నడిపించడానికే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఆరుట్ల గ్రామం తెలంగాణకు ఆదర్శంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాం, కిట్లు అందించడంతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలను ఏర్పాటు చేసి నైపుణ్యాభివృద్ధి, క్రీడల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 9న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవనం ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని, ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీతో విద్యార్థులు ఆడే అవకాశం కల్పించామని చెప్పారు. క్రీడలను ప్రోత్సహించే చర్యలపై అనవసర విమర్శలు చేయొద్దని, ప్రజల మద్దతుతో తెలంగాణను దేశానికి విద్యా రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి, రంగారెడ్డి ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు, తెలంగాణ విద్యా కమిషన్ చైర్‌పర్సన్ ఆకునూరి మురళి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, ఉన్నతాధికారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఎంపీ నిధులు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**చేవెళ్ల, జూన్ 17 (జనంసాక్షి) :** చేవెళ్ల పట్టణ కేంద్రంలోని 12వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఎంపీ నిధులు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, భాజపా నాయకులు కె.ఎస్. రత్నం, బీజేపీ సీనియర్ నాయకులు కంజర్ల ప్రకాష్ బుధవారం స్థానిక వార్డు కౌన్సిలర్ దేవర మనిషా అనంత్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో రహదారి సమస్యను స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకురావడంతో ఎంపీ నిధుల ద్వారా రూ.10 లక్షలు మంజూరు చేయించి సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని కౌన్సిలర్ మనీషా అనంత్ రెడ్డి తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే కాలనీవాసులకు రాకపోకలు సులభం కావడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా పరిష్కరిస్తామని.. 12 వార్డు అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు అంజన్ కుమార్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం, వైభవ్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, చేవెళ్ల బీజేపీ కౌన్సిలర్స్ దయాకర్, మీనాక్షి సత్యనారాయణ, బీజేపీ నాయకులు మాణిక్య రెడ్డి, శర్వలింగం, కుంచం శ్రీనివాస్, అశోక్, ఇంద్రసేనా రెడ్డి, పత్తి సత్యనారాయణ, చంద్రశేఖర్ రెడ్డి, పాగా వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మహేందర్, శేఖర్ రెడ్డి, గణేష్, పురషోత్తం రెడ్డి అభిశేఖర్, మధుకర్, మహేష్, శ్రీనివాస్ కాలనీ అభిలాష్ వాసులు రామస్వామి, ప్రకాష్, హరి శ్రీధర్ రెడ్డి, యాదయ్య, గోపాల్ రెడ్డి, దశరథ్ పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌పై అవగాహన ప్రజల చైతన్యానికి నాంది

ఈ సందర్భంగా తాహాసిల్దార్ షాజిదాబేగం మాట్లాడుతూ...ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన విలువైన హక్కు అని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడం వారి ప్రథమ కర్తవ్యం అని నకిలీ ఓట్లు.తొలగించి అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించడమే సర్ 2026 ముఖ్య ఉద్దేశం అని అన్నారు.బిఎల్ఓ లు ప్రతి ఇంటికి తిరిగి సర్ సర్వేలు పారదర్శకంగా పూర్తిచేయాలని సూచించారు.ఎస్ఐ సున్నం రాఘవేందర్ మాట్లాడుతూ...ఓటు చాలా విలువైనది రాజ్యాంగం కల్పించిన మన హక్కు అని యువత ముందుండి నమోదు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజలు చైతన్యవంతులు అవుతారని అయన అన్నరు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ.2 గోపాల్.డిప్యూటీ తాహా సిల్దార్ శ్రీలత.జిపిఓ లు సయ్యద్ సమీర్.శ్రీనివాస్. నరేష్.రామకృష్ణ.నర్మదా.యువకులు విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### వ్యాపారులకు ఎలాంటి సమస్య వచ్చినా

# పరిష్కారానికి కృషి

**అందుబాటులోకి ఆధునిక మార్కెట్ యార్డు : ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**తాండూరు జూన్ 17(జనంసాక్షి) :** వ్యాపారులకు ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణ గంజ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సల్లా గార్డెన్స్‌లో "ది గ్రెయిన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్" నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరై కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా కట్కం వీరేందర్, ఉపాధ్యక్షులుగా బానకారి క్రిష్ణ, కార్యదర్శిగా దర్మీది ప్రభు, సహాయ కార్యదర్శులుగా నాగారం జగదీశ్వర్, కోశాధికారిగా సీహెచ్ భోజిరెడ్డి ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. అలాగే కార్యవర్గం సభ్యులైన ఎన్. జైపాల్ రెడ్డి, కల్వ రాధాకృష్ణ, బంటారం సుధాకర్, చామ్‌కూర్ విశ్వనాథ్, బిక్కుమల్ల శ్రీధర్, రాజేష్ సోని, దీనేష్ సింగ్, మంకాల రవీందర్, టి. బాలేశ్వర్ గుప్త, మల్లేపల్లి మధుసూదన్ లు ప్రమాణం చేశారు. నూతన అధ్యక్షులు కట్కం వీరేందర్, కార్యదర్శి దర్మీది ప్రభులు మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధి కి కృషి చేస్తామని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పనిచేస్తామని తెలిపారు.ఈ సందర్భంగ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు గంజ్ వ్యాపారులతో నాకు మంచి స్నేహం అనుబంధాలు ఉన్నాయని తెలిపారు. వ్యాపారులకు ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కారానికి ముందుంటానని హామీ ఇచ్చారు. వ్యాపారుల సౌకర్యార్థం కోసం తాండూరులో ఆధునిక మార్కెట్ యార్డును అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు.అనంతరం అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని గజమాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్‌రెడ్డి, మాజీ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు, టీపీపీసీ ప్రచార కార్యదర్శి కరణం పురుషోత్తం రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, కౌన్సిలర్లు, అసోసియేషన్ మాజీ సభ్యులు, వ్యాపారులు పాల్గొన్నారు.

## అధికారుల తప్పిదమా..?
# నాయకుల అతి ఉత్సాహమా..?



**కొందుర్గు,జనంసాక్షి:** మండల కేంద్రమైన కొందుర్గు గ్రామ పంచాయతీ పరిధిలో ప్రోటోకాల్ వివాదం తీవ్ర దుమారం రేపుతోంది. కొందుర్గు శివారులో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై కొందుర్గు సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. అధికారుల తీరుపై, అధికార పార్టీ నాయకుల అతి ఉత్సాహంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాను దళిత సర్పంచ్‌ననే కారణంతోనే తనను మాటిమాటికి అవమానిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గంగన్నగూడ, చేరుకుపల్లి, విశ్వనాథపురం, రావిర్యాల వైపు వెళ్లే రహదారిలో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్‌ను పూర్తిగా తుంగలో తొక్కారని సర్పంచ్ ప్రభాకర్ ఆరోపించారు. కొందుర్గు గ్రామ పంచాయతీ పరిధిలోని గంగన్నగూడ వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకంపై ప్రోటోకాల్‌ను విస్మరించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కొందుర్గు శివారులోని అభివృద్ధి పని శిలాపలకంపై గంగన్నగూడ సర్పంచ్ పేరును కూడా చేర్చడాన్ని తీవ్రంగా ఖండించారు.

ఈ బ్రిడ్జ్ ప్రారంభోత్సవంలో కేవలం సర్పంచ్‌కే కాకుండా, అధికారు పార్టీకి చెందిన వార్డు సభ్యులకు కూడా కనీస ప్రాధాన్యత దక్కలేదని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డు మెంబర్లను సైతం ఘోరంగా అవమానించారని సర్పంచ్ ప్రభాకర్ విలేకరుల సమావేశంలో దుయ్యబట్టారు. ఈ ఘటనకు అధికారుల నిర్లక్ష్యమా లేక నాయకుల అతి ఉత్సాహమా? అని సర్పంచ్ ప్రశ్నించారు. కొందుర్గు మండల కేంద్రంలో జరిగిన ఈ ప్రోటోకాల్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారుల నిర్లక్ష్యంపై, బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఈ విషయమై జిల్లా అధికారులు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కొందుర్గు సర్పంచ్ కోరారు. విలేకరుల సమావేశంలో ఉప సర్పంచ్ చిప్ప చంద్రశేఖర్,వార్డు సభ్యులు ,దుర్గాని శ్రీను,వసూరి,సునీత, వెంకటేష్, ప్రవీణ్, శ్వేతారెడ్డి, నవీన్, లక్ష్మీ,లింగం, సువర్ణ,అనూష, సుల్తానాలు పాల్గొన్నారు.

# శ్రీ రమణపురం అభివృద్ధికి రూ.1.50 కోట్ల నిధులు

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పరమేశ్వర్ రెడ్డి
- డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులు వేగంగా
- వర్షాకాలం ముందు శాశ్వత పరిష్కారం
- ప్రజా సమస్యలకు స్పందించిన కాంగ్రెస్



**ఉప్పల్ / రామంతాపూర్, జూన్ 17 (జనం సాక్షి):** రామంతాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రమణపురం కాలనీ అభివృద్ధికి రూ.1.50 కోట్ల నిధులు కేటాయించి చేపట్టిన మౌలిక సదుపాయాల పనులను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. కాలనీలో ఎన్నో ఏళ్లుగా నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, వర్షాకాలంలో నీటి నిల్వలు, దెబ్బతిన్న రహదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. రూ.98 లక్షల వ్యయంతో ఆధునిక స్టార్మ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం, రూ.52 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఇటీవల కాలనీలో పర్యటించిన సమయంలో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న పరమేశ్వర్ రెడ్డి, వెంటనే నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు నిధులు మంజూరు చేయించి పనులు ముందుకు సాగడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రాధాన్యం ఇస్తున్నామని, వర్షాకాలంలో నీటి నిల్వలు, డ్రైనేజీ సమస్యలు రాకుండా సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గుంతలు లేని రహదారులు, మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి కాలనీ అభివృద్ధి తమ ధ్యేయమని, ప్రజల సమస్యల పరిష్కారమే రాజకీయ లక్ష్యమని స్పష్టం చేశారు. చేపట్టిన పనులను నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో పి. రాఘవేందర్, రాములు, లక్ష్మారెడ్డి, లూకాస్, పూస శ్రీనివాస్, లుధు రెడ్డి, బొల్లి రాజు, సోమశేఖర్, అప్ప శాస్త్రి, లింగస్వామి, ఆనంద్, సంతోష్, కృష్ణ, శ్రావణ్, జానీ, సుధాకర్, వినోద్, డేవిడ్, ప్రవీణ్, బాలలక్ష్మి, పద్మజ, కృష్ణవేణి, సరస్వతి, ఇందిర, ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, సందీప్, భాస్కర్, హాలీం తదితరులు పాల్గొన్నారు. స్థానికులు మాట్లాడుతూ, చాలా కాలంగా ఉన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించడం సంతోషకరమని, పనులు పూర్తయితే కాలనీవాసులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉప్పల్ ఆర్టీఏలో రెండో రోజూ సేవలు స్తంభనం

**సాంకేతిక సమస్యతో రవాణా శాఖ సేవలకు తీవ్ర అంతరాయం**

**గంటల తరబడి నిరీక్షించినా పనులు కాక నిరాశతో వెనుదిరిగిన ప్రజలు**



**ఉప్పల్, జూన్ 17 (జనం సాక్షి):** హైదరాబాద్‌లోని ఉప్పల్ ఆర్టీఏ కార్యాలయంలో వరుసగా రెండో రోజూ రవాణా శాఖ సేవలు పూర్తిగా స్తంభించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేశవ్యాప్తంగా రవాణా శాఖ సేవలకు ప్రధాన ఆధారంగా ఉన్న కేంద్ర సర్వర్లైన వాహన్, సారథి సాంకేతిక లోపాల కారణంగా మొరాయించడంతో లెర్నింగ్ లైసెన్స్‌లు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, వాహన రిజిస్ట్రేషన్లు, యాజమాన్య మార్పులు, అడ్రస్ మార్పులు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, పర్మిట్లు, ఇతర ఆన్‌లైన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి.

ప్రతిరోజూ వందల సంఖ్యలో ప్రజలు వివిధ సేవల కోసం ఉప్పల్ ఆర్టీఏ కార్యాలయానికి వస్తుంటారు. అయితే గత రెండు రోజులుగా సాంకేతిక సమస్య కొనసాగుతుండటంతో ఒక్క పని కూడా సక్రమంగా జరగక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముందుగానే ఆన్‌లైన్‌లో స్లాట్లు బుక్ చేసుకుని వచ్చిన విద్యార్థులు, ఉద్యోగులు, వాహన యజమానులు, డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తుదారులు గంటల తరబడి కార్యాలయ ప్రాంగణంలో వేచి చూసినా పనులు పూర్తికాకపోవడంతో నిరాశతో వెనుదిరగాల్సి వచ్చింది.



**నిజాంపేట్ జూన్ 17( జనం సాక్షి) :** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో బుధవారం నూతనంగా ఎస్ఐ బాధ్యతలు చేపట్టిన శ్రీధర్ కు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబశివరెడ్డి ఎస్సై ని కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

# నవీన ఆదర్శ పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం




**కొడంగల్, జూన్ 17 (జనం సాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో నవీన ఆదర్శ పాఠశాలలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా కొత్తగా పాఠశాలలో చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం చేయించారు. ముందుగా సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి. విద్యార్థులకు ఉచిత పలకలు, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే చదువులపై శ్రద్ధ కనబరిచి, క్రమశిక్షణతో విద్యాభ్యాసం కొనసాగించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ లక్ష్మీ వెంకటయ్య, ప్రిన్సిపాల్ డి.వి. నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష్, ఎల్ ఎన్ పి హెచ్ నాయకులు సూర్య నాయక్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎంపీడీవోపై ఆరోపణలు

## అటెండర్లతో వ్యక్తిగత పనులు?





**శంషాబాద్,జూన్17(జనంసాక్షి) :** ప్రభుత్వ ఉద్యోగులను అధికారిక విధులకు బదులుగా వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్నారనే ఆరోపణలు శంషాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంపై చర్చనీయాంశంగా మారాయి. శంషాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జి. మున్నిపై అటెండర్లతో వ్యక్తిగత పనులు చేయించుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల పర్యటనలకు వెళ్లిన సమయంలో అటెండర్లనే కారు డ్రైవర్లుగా వినియోగించడం, కార్యాలయ వాహనాన్ని శుభ్రం చేయించడం, అలాగే ఇంటి పనుల్లోనూ వారిని ఉపయోగించుకుంటున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులను వారి విధులకు విరుద్ధంగా వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం సేవా నిబంధనలకు విరుద్ధమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను వెలికి తీసి, అవసరమైతే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# హెల్మెట్లు ధరించడం పట్ల అవగాహన కలిగి ఉండాలి

**కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ ఎల్ భాస్కర్ రెడ్డి**



**కాప్రా , జూన్ 17 (జనం సాక్షి )..** సమాజానికి పాత్రికేయులు ఆదర్శనీయంగా నిలిచే క్రమంలో హెల్మెట్లు అందరూ ధరించాలన్న కార్యక్రమం అభినందనీయమని కుషాయిగూడ ఎస్ హెచ్ ఓ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా సర్కిల్ కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ ఆధ్వర్యంలో కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ అధ్యక్షులు, భాగ్యనగర్ గ్రీన్ సిటీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ వడ్లోజు జ్యోతిర్మయాచారి అధ్యక్షతన ఏర్పాటుచేసిన హెల్మెట్ల పంపిణీ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ సభ్యులందరికీ హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా పోలీసులు చేపడుతున్న అరైవ్ ఆ లైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు హెల్మెట్లు ధరించాలని సూచించారు. హెల్మెట్లు ధరించకపోతే కుటుంబ సభ్యులందరినీ పూర్తి తెచ్చుకొని విధిగా హెల్మెట్లు ధరించాలన్నారు. హెల్మెట్ల ధారణ గురించి కుషాయిగూడ ఎస్ఐలు వెంకన్న సుధాకర్ రెడ్డిలు విషాధికరించారు. కాప్రా ప్రెస్ క్లబ్ సంక్షేమం కోసం తమ వంతు సహకారం అందిస్తామని విశిష్ట అతిథి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు పేర్కొన్నారు. అనంతరం పాత్రికేయులు పోలీసులు హెల్మెట్లను ధరించి బైక్ ర్యాలీ నిర్వహించి హెల్మెట్లు ధరించే ఆవశ్యకతను ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ డిస్టిక్ 320 సి మొదటి వాయిస్ డిస్టిక్ గవర్నర్ ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ మండా సురేష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆదిమూలం శ్రీనివాస్, కోశాధికారి వట్టిపెల్లి సురేష్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ నర్సింగ్ గౌడ్,మనోజ్ ఎంక్లేవ్ అధ్యక్షులు శివరాజ్ , రాజు పద్మశాలి, గ్రేటర్ హైదరాబాద్ వడ్డెర సంఘం అధ్యక్షులు బోదాసు రవి, మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి, వాల్య నాయక్, నవీన్ గౌడ్, , సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు.



# వ్యక్తి అదృశ్యం



**కేశంపేట, జూన్ 17 (జనం సాక్షి ) :** వ్యక్తి అదృశ్యమైన సంఘటన కేశంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. సీఐ నరహరి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కేశంపేట గ్రామానికి చెందిన మంగళి మల్లేష్(35) కు అనూష తో 13 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వృత్తిరీత్యా కటింగ్ షాప్ నడిపిస్తూ జీవనం సాగిస్తున్నాడు. మల్లేష్ కు ఇద్దరు పిల్లలు ఉన్నారు. 16వ తేదీ రాత్రి మల్లేష్ మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. మద్యం తాగొద్దంటూ భార్య మందలించింది. మల్లేష్ 17వ తేదీ ఉదయం షాపుకు వెళతానని ఇంట్లో చెప్పి వెళ్ళాడు. పిల్లలని స్కూలుకు పంపే క్రమంలో అనూష కటింగ్ షాప్ మూసి ఉండటాన్ని గమనించి మల్లేష్ కు ఫోన్ చేసింది. ఫోన్ స్విచ్ ఆఫ్ అవ్వడంతో చుట్టు ప్రక్కల వారిని అడిగినా ఆచూకీ తెలియలేదు. మల్లేష్ భార్య అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ తెలిపారు.



## దివ్యాంగులు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

### డాక్టర్ రవీంద్ర యాదవ్

**కొడంగల్, జూన్ 17 (జనంసాక్షి):** దివ్యాంగులు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని డాక్టర్ రవీంద్ర యాదవ్ కొడంగల్ ఏపీఎం గోపాల్ అన్నారు. బుధవారం కొడంగల్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న దివ్యాంగుల పునరావాస కేంద్రంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారి సహకారంతో దివ్యాంగులకు స్వయం ఉపాధి పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ రవీంద్ర యాదవ్, కొడంగల్ ఏపీఎం గోపాల్ హాజరై కార్యక్రమంలో భాగంగా అర్హులైన దివ్యాంగులకు స్వయం ఉపాధి కోసం రూ. 25,000 విలువైన "సీడ్ గ్రాంట్" మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు వెంకటేష్ ,సాయి శంకర్ రెడ్డి, భాను మాట్లాడుతూ దివ్యాంగులకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ సి ,సీసీ మోనమ్మ, మంగమ్మ లక్ష్మి, వివిధ గ్రామాల దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌కి పాల్పడితే జైలు శిక్ష ఖాయం

### శంషాబాద్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ కుమార్



**శంషాబాద్, జూన్17 (జనంసాక్షి) :** మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అట్టి వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని శంషాబాద్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆర్‌జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ సీఐ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల బస్సు డ్రైవర్లపై ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. డ్రైవర్లకు బ్రెత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించి, రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం కలిగించేలా నిర్లక్ష్యంగా వ్యవహరించినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల సురక్షిత రవాణా కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాళీమందిర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### బైక్ రైడర్ మృతి

**రాజేంద్రనగర్, జూన్17(జనంసాక్షి) :** బైక్ అదుపు తప్పి మృతి చెందిన ఘటన నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మంగళవారం నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాళీమందిర్ ఆలయం సమీపంలో తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. అతివేగంగా వెళ్తున్న కేటీఎం బైక్ అదుపుతప్పి రోడ్డుమధ్యలో ఉన్న ప్రకటన బోర్డును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బైక్ నడిపిన వ్యక్తి మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ ఘటనలో వెనుక కూర్చున్న వ్యక్తికి స్వల్ప గాయాలు కాగా, అతడిని షాదాన్ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నార్సింగ్ సర్కిల్ పరిధిలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**రాజేంద్రనగర్, జూన్17(జనంసాక్షి) :** నార్సింగ్ సర్కిల్ పరిధిలో వర్షాకాల సన్నద్ధత, చెట్ల కొమ్మల తొలగింపు , ఫీడర్ నిర్వహణ పనుల కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు నార్సింగ్ సెక్షన్ ఏఈ వి. మణికంఠ తెలిపారు. మార్కెట్ యార్డ్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ వివేకానంద ఫీడర్‌కు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11 కేవీ న్యూ నరసింగి ఫీడర్‌కు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. అలాగే ఇబ్రహీంబాగ్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఉస్మాన్‌సాగర్, 11 కేవీ మిలిటరీ-1 ఫీడర్లకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

# ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ జన్మదిన వేడుకలు

### 'టీం హైదరాబాద్' ఆధ్వర్యంలో ఘనంగా సేవా కార్యక్రమాలు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివాసంశెట్టి సుభాష్ (అన్నయ్య) జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, జూన్ 17వ తేదీన 'టీం హైదరాబాద్' ఆధ్వర్యంలో పలు వినూత్న సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అన్నయ్యపై ఉన్న అభిమానాన్ని చాటుకుంటూ, సమాజానికి ఉపయోగపడేలా ఈ రోజంతా వివిధ సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 10:00 గంటలకు బుక్స్ పంపిణీ: హైదరాబాద్‌లోని రంగారెడ్డి నగర్ గవర్నమెంట్ స్కూల్‌లో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది





మధ్యాహ్నం 12:00 గంటలకు కేక్ కటింగ్: అభిమానులు, నాయకులు మరియు కార్యకర్తల సమక్షంలో మంత్రి గారి జన్మదిన వేడుకల కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. మధ్యాహ్నం 12:30 గంటలకు అన్నదాన కార్యక్రమం: శ్రీ రాజరాజేశ్వరి అనాథాశ్రమంలోని వృద్ధులకు ఆకలి తీర్చేందుకు ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు " వాసంశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు

## నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

### ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూన్17(జనంసాక్షి) :** "నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తన ధ్యేయం" అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని డివిజన్ 120, 122 పరిధిలో రూ. 2.16 కోట్ల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. రాజేంద్రనగర్ విలేజ్, భగవత్ గూడ, శివసాయి ఫేజ్-2, ప్రతాప్ నగర్, రాధా రియాలిటీ, శ్రీనివాసం ఎన్క్లేవ్, సూర్యోదయ కాలనీ, కాలికా నగర్ ప్రాంతాల్లో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డి, నాయకులు పలుకు చెరువు మహేష్, ఆర్. శ్రవణ్, వర్రీ లలిత్, ఎ. జాన్ పాల్ , వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు.

## అంబర్‌పేట్‌లో సామూహిక అక్షర అభ్యాసం



**అంబర్‌పేట్, జూన్ 17 (జనం సాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమం తో పాటు పూర్వ ప్రాథమిక విద్యను కూడా ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తుంది ఈ అవకాశాన్ని నాలుగు సంవత్సరాల పిల్లలందరూ ఉపయోగించుకోవాలని గతంలో నాలుగు సంవత్సరాల పిల్లల్ని పాఠశాలలో చేర్చు కునేవారు కారు, ఈ విద్యాసంవత్సరం నుండి ప్రవేశపెట్టిన ఈ సదుపాయాన్ని సద్వినియోగపరుచుకోవాలని తల్లిదండ్రులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరారు. అంబర్‌పేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (పోలీస్ బాయ్స్ ) లో సామూహిక అక్షరాభ్యాసం జరిగింది . ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ చెకేరా బేగం, ప్రధానోపాధ్యాయుడు గోలి రెడ్డి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## ప్రేమికురాలితో ఫోన్‌లో గొడవ

### 'చనిపోతా' అని చెప్పి వెళ్లిన యువకుడు అదృశ్యం



**శంషాబాద్, జూన్17 (జనం సాక్షి) :** ప్రేమికురాలితో ఫోన్‌లో తీవ్ర వాగ్వాదం అనంతరం "చనిపోతా" అని చెప్పి వెళ్లిన యువకుడు అదృశ్యమైన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్‌కు చెందిన దోసాడ రాహుల్ (32) తిమ్మాపూర్ సమీపంలోని కోకోటిని (చాక్లెట్) కంపెనీలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. విధులకు సమీపంగా ఉండేందుకు గత రెండు రోజులుగా ఘన్సిమియాగూడలో స్నేహితుడి గదిలో ఉంటున్నాడు. జూన్ 16 రాత్రి తనతో కలిసి పనిచేస్తున్న యువతితో ఫోన్‌లో గొడవ జరిగిన అనంతరం "చనిపోతా" అంటూ తన ద్విచక్ర వాహనంపై వెళ్లిపోయాడు. ఆ తర్వాత నుంచి రాహుల్ ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుండటంతో కుటుంబ సభ్యులు, బంధువులు, పరిసర ప్రాంతాల్లో గాలించినా అతని ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శంషాబాద్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఫ్యూచర్ సిటీ ఇన్‌స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి తెలిపారు.

## వృద్ధుడి అదృశ్యం



**అంబర్‌పేట్ జూన్ 17 (జనం సాక్షి) :** అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముంటున్న కే బాలకృష్ణయ్య 72 వృద్ధుడు అదృశ్యమయ్యాడు. పోలీసులు వివరాల ప్రకారం ఈ వృద్ధుడు 14 -6-2026 మధ్యాహ్నం 1:30 గంటలకు ఇంటి సమీపంలోని టీ దుకాణానికి వెళ్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. ఈ వ్యక్తి నాలుగు అడుగులు 8 అంగుళాలు చామన చాయ తెలుగు భాష మాత్రమే మాట్లాడుతాడు. ధరించిన దుస్తులు తెలుపు రంగు కుర్తా పైజామా పసుపు రంగు మరియు వంకాయ రంగు కండువా ఈ వ్యక్తికి మానసికపరిస్థితి బాగోలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. సదురు వ్యక్తి ఆచూకీ తెలిసిన అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు 8712661269 / 8688 422674 సమాచారాన్ని అందించగలరు.

## ఉప్పల్ ఆర్టీఏలో రెండో రోజూ సేవలు స్తంభనం

**ఉప్పల్ (జనం సాక్షి):** ఉప్పల్ ఆర్టీఏ కార్యాలయంలో వరుసగా రెండో రోజూ రవాణా శాఖ సేవలు పూర్తిగా స్తంభించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేశవ్యాప్తంగా రవాణా శాఖ సేవలకు ప్రధాన ఆధారంగా ఉన్న కేంద్ర సర్వర్లైన వాహన్, సారథి సాంకేతిక లోపాల కారణంగా మొరాయించడంతో వాహన రిజిస్ట్రేషన్లు, యాజమాన్య మార్పులు, ఆన్‌లైన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి.

# జీవో 190 అమలు చేయాలి



**షాబాద్, జూన్ 17 (జనంసాక్షి):** ఉపాధ్యాయులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రభుత్వం జీవో 190నీ వెంటనే అమలు చేయాలని షాబాద్ మండల జీవో 190 ఉపాధ్యాయులు కోరారు. బుధవారం పిఆర్టియు షాబాద్ మండల అధ్యక్షులు డేవిడ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణయ్యకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... జీవో 317 ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రభుత్వం జీవో 190 ద్వారా మూడు సంవత్సరాలు డిప్యూటేషన్ అవకాశం కల్పించి వారి యొక్క సొంత జిల్లాలకు పంపించాలని నిర్ణయించి అన్ని డిపార్ట్మెంట్ల ఉద్యోగులను వారి సొంత జిల్లాలకు పంపించారు. కానీ ఒక్క ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లో మాత్రం పంపలేదు కాబట్టి ఉపాధ్యాయులకు కూడా జీవో 190 అమలు చేయాలని పిఆర్టియు సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన ప్రభుత్వ చీఫ్ పీప్



**షాబాద్, జూన్ 17 (జనంసాక్షి):** మండల పరిధిలోని మాచన్పల్లి మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి తండ్రి దశదినకర్మ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు పట్నం అవినాష్ రెడ్డి తో కలిసి పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ పీప్ పట్నం మహేందర్ రెడ్డి. మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు, వారి తండ్రి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ వారి బాధలో తాము అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గూడూరి నర్సింగ్ రావు, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ నాయక్, రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి తహసిల్దార్‌గా సుజాత బాధ్యతల స్వీకరణ



**మల్కాజిగిరి జూన్ 17(జనంసాక్షి):** మల్కాజిగిరి మండల నూతన తహసిల్దార్‌గా సుజాత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి గా విధులు నిర్వహించిన ఆమె, బదిలీపై ఇక్కడికి వచ్చారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే సమస్యలను సత్వరమే గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. మండల పరిధిలోని ప్రభుత్వ భూములను, చెరువులను ఆక్రమణల బారిన పడకుండా పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ సుజాత ఈ సందర్భంగా వెల్లడించారు.కార్యాలయ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# 34వ వార్డు ప్రజల దాహం తీర్చిన కౌన్సిలర్ సుప్రీతా కరుణాకర్ పటేల్




**తాండూరు జూన్ 17(జనంసాక్షి):** తాండూరు పట్టణం 34వ వార్డులో గత 4-5 రోజులుగా మంచినీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్యను గుర్తించిన వార్డు మున్సిపల్ కౌన్సిలర్ సుప్రీతా కరుణాకర్ పటేల్ వెంటనే స్పందించారు. మున్సిపల్ అధికారు లతో మాట్లాడి వార్డుకు నీటి ట్యాంకర్‌ను ఏర్పాటు చేయించారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించినందుకు వార్డు ప్రజలు కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

# ఘనంగా ఉప్పల్ బిల్డర్స్ సర్వసభ్య సమావేశం

- **సమావేశంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి**
- **నిర్మాణరంగం ఎదుర్కొంటున్న పది సమస్యలపై చర్చ**




**బోడుప్పల్, (జనంసాక్షి):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లిలోని తులిప్స్ గ్రాండ్ హోటల్‌లో ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ అధ్యక్షతన, జనరల్ సెక్రటరీ సామ సతీష్ రెడ్డి సమన్వయంతో నిర్వహించిన ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో బిల్డర్స్ పాల్గొన్నారు. సమావేశానికి తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు సి. ప్రభాకర్ రావు, ముఖ్య సలహాదారులుగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షుడు జేపీ విద్యాసాగర్ ముఖ్య అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. నిర్మాణ రంగానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా సెంట్రింగ్, మేస్త్రి కార్మికుల సమ్మె ప్రభావం, టీజీఎస్పీడీసీఎల్ శాఖ నుంచి బిల్డర్లకు ఎదురవుతున్న వివిధ ఇబ్బందులు, అలాగే ఇటీవల ప్రభుత్వం పట్టా భూములు, రిజిస్టర్డ్ ప్లాట్లను నిషేధిత జాబితాలో చేర్చిన అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. ఈ సందర్భంగా బిల్డర్స్ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు.

# ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు

- **ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య..**
- **బడిబాట కార్యక్రమంలో బూర్గుల గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి**
- **అక్షరాభ్యాసం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, పంపిణి**





**ఫరూక్ నగర్, (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని బూర్గుల గ్రామ సర్పంచ్ చిలకమర్రి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు అక్షరాభ్యాసం కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాదన్నరు. చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని కోరారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పాఠశాల, గ్రామ పరిశుభ్రత పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు.చదువుతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, పరిశుభ్రత అలవర్చుకుంటేనే సమాజానికి ఆదర్శ పౌరులుగా ఎదుగుతారని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి కూడా గ్రామపంచాయతీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే 9 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరడం హర్షించదగ్గ విషయం అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రీతిభాల, కౌసల్య, భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, ఆదర్శ అమ్మా పాఠశాల చైర్మన్ సుజాత, గ్రామ ఉపసర్పంచ్ శివలీల రాజేందర్, వార్డ్ మెంబర్స్ పవన్ కుమార్,శేఖర్ సత్యనారాయణ, స్వప్న జంగయ్య, కవిత పరుశరామ్, అంగన్వాడీ టీచర్స్ , జంగయ్య, రామ్, గ్రామా మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# భూభారతి రీ సర్వే ద్వారా రైతులకు శాశ్వత పరిష్కారం

- **గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ వల్ల పేద ప్రజల భూములకు అన్యాయం**
- **నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



**పెద్ద శంకరంపేట, జూన్ 17 (జనంసాక్షి):** భూభారతి భూముల రి సర్వే కార్యక్రమం ద్వారా రైతులకు భూములకు సంబంధించి శాశ్వత పరిష్కారం లభిస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని జూకల్ లో నిర్వహించిన భూభారతి భూముల రి సర్వే అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు.. రైతుల భూములకు శాశ్వత రక్షణ కల్పించేందుకు ఎలాంటి సరిహద్దు తగాదాలు లేకుండా చూసేందుకే ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భూభారతి భూముల రి సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల తెలంగాణలో పేద ప్రజల భూములకు తీరని అన్యాయం జరిగిందని. అమాయకుల భూములు కబ్జాలు పాలు కావడానికి ఈ ఫోటో కారణమైందని ఆయన విమర్శించారు. ధరణి ఫోటోలు వల్ల ఎంతోమంది నిజమైన లబ్ధిదారులు తమ సొంత భూములపై హక్కులు కోల్పోయి కార్యాలయాలు చుట్టూ తిరగలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భూభాంతి భూముల రి సర్వే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో జరిగే ఈ సర్వే ద్వారా ప్రతి ఒక్కరి భూమికి స్పష్టమైన డిజిటల్ రికార్డులు అందుబాటులోకి వస్తాయని వివరించారు.. గతంలో ఉన్న భూ రికార్డుల లోపాలను సవరించి పారదర్శకంగా భూముల సరిహద్దులను నిర్ణయించడానికి ఈ గ్రామ సభలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన వివరించారు. జూకల్ గ్రామ రైతులందరూ సర్వే అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించి తమ భూములకు సంబంధించి సరైన పత్రాలను. చూపించి రీసర్వేన్ విజయవంతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి. తాసిల్దార్ నారాయణ. అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి నారా గౌడ్ అధిక సంఖ్యలో గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# లైబ్రరీ భవనం ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్ కు కేటాయించాలి

**- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్**

**చేవెళ్ల, జూన్ 17 (జనంసాక్షి):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేవెళ్ల పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న లైబ్రరీ భవనాన్ని ఎస్సి బాలికల కళాశాల హాస్టల్ కు కేటాయించాలని చేవెళ్ల ఆర్డీఓకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. 2018 సంవత్సరంలో చేవెళ్లకు ఎస్సీ బాలుర బాలికల కళాశాల హాస్టల్స్ మంజూరు అయ్యిందని అప్పటినుంచి ఇప్పటివరకు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని అన్నారు. హాస్టల్ భవన యజమానులకు అద్దె సరిపోక అద్దె భవనాలు ఇవ్వడానికి ముందుకు రావడంలేదని, భవన యజమానులకు సరైన సమయంలో బిల్లులు కూడా రావడంలేదని అందుకే వాళ్ళు హాస్టల్ నిర్వాహణ కోసం భవనాలు ఇవ్వడానికి ముందుకు రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తద్వారా పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం ఎస్సీ నియోజకవర్గం అయినప్పటికీ ఎస్సీ విద్యార్థులకు



తీవ్ర అన్యాయం జరుగుతోందని అన్నారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే స్పందించి వెంటనే ఎస్సీ కళాశాల బాలికల వసతిగృహం నిర్మించాలని అన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంపీ, ఎమ్మెల్యే కార్యాలయాలు ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**మల్కాజిగిరి జూన్ 17 (జనంసాక్షి):** బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు రామచర్ల నర్సింగ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మల్కాజిగిరి డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ బద్దం పరశురాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా రామచేర్ల నర్సింగ్ మాట్లాడుతూ, మర్రి రాజశేఖర్ రెడ్డి చొరవతో మల్కాజిగిరి డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి 2.50 కోట్ల నిధులను ప్రభుత్వం నుంచి సాధించడం జరిగిందని తెలిపారు. అలాగే పాత కోర్టు భవనం ఉన్న రెండు ఎకరాల భూమిని కూడా డిగ్రీ కళాశాలకు కేటాయించాలని ప్రభుత్వం వద్ద నిరంతరం పోరాడుతున్నారని పేర్కొన్నారు.

విద్యార్థుల అభివృద్ధి, విద్యా సదుపాయాల కోసం కృషి చేసే ఇలాంటి నాయకుడు మన ఎమ్మెల్యేగా ఉండటం మల్కాజిగిరి ప్రజల అదృష్టమని



అన్నారు. ప్రజల మధ్య నిరంతరం ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేష్, విఘ్నేష్, రాకేష్, శివ, స్వప్నలత, హారికతో పాటు డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా రిక్రూట్‌మెంట్ డ్రైవ్

**- వరుణ్ మోటార్స్ మెగా జాబ్ మేళా**

**మల్కాజిగిరి జూన్ 17(జనంసాక్షి):** నేరేడ్‌మెట్‌లోని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు గురువారం 18న ఉదయం 11:00 గంటలకు ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ వరుణ్ మోటార్స్ మారుతీ సుజుకి-వరుణ్ గ్రూప్ ఆధ్వర్యంలో మెగా రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బండి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, ట్రూవాల్యూ సేల్స్, అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్స్, ఆడిట్ ఎగ్జిక్యూటివ్స్ ఉద్యోగాలకు రిక్రూట్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండి, అభ్యర్థులు తమ వెంట బయోడేటా తప్పనిసరిగా తీసుకు రావాలని తెలిపారు.

ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు ఖచ్చితంగా ఫార్మల్ డ్రస్ కోడ్ పాటించాల్సి ఉంటుంది. నిరుద్యోగ యువత, అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ ఎస్. రాజేశ్ కుమార్ కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు నిర్దేశిత సమయానికి కళాశాల ప్రాంగణానికి చేరుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 8886821215, 9848680 265 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# యూరియా యాప్ పై రైతులకు అవగాహన

**- రైతులకు ఉచితంగా కంది విత్తనాల అందజేత**





**న్యాల్ కల్, జూన్ 16, (జనంసాక్షి) :** జాతీయ ఆహార భద్రతా పథకం, రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం న్యాల్ కల్ లోని రైతు వేదికలో యూరియా యాప్ పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జహీరాబాద్ డివిజన్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి బిక్షపతి రైతులకు యూరియా యాప్ పై అవగాహన కల్పించారు. ప్రస్తుత వాతావరణం దృష్ట్యా, జిల్లా వ్యవసాయ అధికారుల ఆదేశం మేరకు పప్పు దినుసుల సాగు విస్తీర్ణం పెంచేందుకు ఉచితంగా కంది విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ, సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, రైతులు హాజరయ్యారు.

## మల్కాజిగిరి

# డిప్యూటీ తహసిల్దార్‌గా ఆలూరి రంజనీ యాదవ్



**మల్కాజిగిరి, జూన్ 17 (జనంసాక్షి):** మల్కాజిగిరి మండల నూతన డిప్యూటీ తహసిల్దార్‌గా ఆలూరి రంజనీ యాదవ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు సికింద్రాబాద్ మండలంలో డిప్యూటీ తహసిల్దార్‌గా విధులు నిర్వహించిన ఆమె, బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా రంజనీ యాదవ్ మాట్లాడుతూ, కార్యాలయానికి వచ్చే ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. మండల పరిధిలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆమె పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన రంజనీ యాదవ్‌కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు




**మల్కాజిగిరి జూన్ 17 (జనంసాక్షి):** మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ లో డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ హాజరై కేక్ కట్ చేశారు. బాణాసంచా కాల్చి, స్వీట్లు పండ్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, సిద్ధి రాములు, రామచెర్ల నర్సింగ్,నాగేష్ గౌడ్, మర్రి శ్రీను, కావాలి శ్రీనివాస్, నందు, శంకర్ భాను,సూర్య ప్రకాష్, ఎస్వీఆర్ వెంకట్,చిట్టి బాబు, సంతిపండు శ్రీనివాస్ కపూర్,సురేష్,హబీబ్,రెబ్బ వాసు,వాసు, దత్తు,నరహరి రాజేష్,సుధాకర్,ప్రేమ్,అశోక్,మల్లేష్,రాజా,భారత్,గణేష్ నాయక్,తిరుపతి, లక్ష్మణ్‌చారి, కరీరాజు, విజయ్,మధు, యాదగిరి, శేషిదార్, భాస్కర్, విఘ్నేశ్, సీదులు, దాస్, సోను,అజీజ్,శ్రీనివాస్,అనిత,లక్ష్మి,లలిత,ఫాతిమా,వరలక్ష్మి,శైలేజ,జ్యోతి,కవితా,సరిత,మౌనికా,స ుమతీ,ఉమా, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓటరు జాబితాల ప్రక్షాళనపై దుష్ప్రచారాన్ని నమ్మవద్దు

**- బీజేవైఎం రాష్ట్ర నాయకులు డా. వైభవ్ రెడ్డి**



**చేవెళ్ల, జూన్ 17 (జనంసాక్షి):** అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావడమే ఓటరు జాబితాల ప్రత్యేక సమీక్ష లక్ష్యమని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. మల్గారి వైభవ్ రెడ్డి బుధవారం ప్రకటన ద్వారా తెలిపారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై కొందరు రాజకీయ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు విశ్వసించవద్దని సూచించారు. ఇంటింటి ధృవీకరణ ద్వారా కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, ద్వంద్వ నమోదుల నివారణ, వివరాల సవరణ జరుగుతాయని వివరించారు. ప్రజలు ఎన్నికల అధికారులకు సహకరించి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని వైభవ్ రెడ్డి కోరారు.

# అబద్ధాలతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్



**ఫరూఖ్ నగర్ (జనంసాక్షి) :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల అనంతరం షాద్ నగర్ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ మరో సారి అసెంబ్లీలో అడుగు పెట్టేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. షాద్ నగర్ పట్టణం కుంట్ల రామ్ రెడ్డి గార్డెన్ లో అంజయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో భాగంగా ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సభ్యత్వ నమోదు ప్రక్రియలో బూత్ స్థాయి కార్యకర్తలతో పాటు పార్టీ శ్రేణులు నియోజకవర్గ వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ఇంటింటికి తిరుగుతూ సభ్యత నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని డిజిటల్ సభ్యత్వ నమోదులో భాగంగా ప్రతి సభ్యుడి, సభ్యురాలి ఫోటోను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని కోరారు. సర్ ప్రక్రియలో భాగంగా బీఎల్ ఓలతో ప్రతి బూత్ స్థాయి కార్యకర్త సమన్వయపరచుకొని ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో పాల్గొనాలని, బోగస్ ఓట్లను తొలగించడంతోపాటు, నిజమైన ఓటర్లను పొందుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీ కార్యక్రమాలలో ఎవరైతే ఆసక్తిగా పాల్గొంటారో వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని రానున్న రోజుల్లో వాళ్లే నాయకులు అవుతారనే విషయాన్ని నేటితరం కార్యకర్తలు గ్రహించాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును తీవ్రస్థాయిలో ఎండగట్టారు. కేటీఆర్ పాదయాత్రతో కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం వచ్చిందని, కేటీఆర్ పాదయాత్ర భయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుటాహుటిన పాలమూరు రిజర్వాయర్లను సందర్శించారని, సందర్శించిన ఎలాంటి ఫలితం లేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ తెలంగాణలోని ప్రతి రైతు భూమికి నీళ్లు అందించాలని దృఢ సంకల్పంతో తన పాలన కొనసాగించారని ఇందులో భాగంగానే ఎన్నో రిజర్వాయర్లను నిర్మించి సాగునీటిని అందుబాటులోకి తెచ్చారని వివరించారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను నీండ ముంచిందని, లక్షలాదిమంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ నిధులను ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూ చదువులకు దూరం చేస్తుందని తీవ్రస్థాయిలో ఆరోపించారు. నాటి కేసీఆర్ పాలనలో వందలాది గురుకులాలు మెడికల్ కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు పీజీ కళాశాలలు పురుడుపోసుకున్నాయని, కేజీ టు పీజీ వరకు ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని దృఢ సంకల్పంతో నాడు చేపట్టిన గురుకుల పాఠశాలలు నేడు ఎన్నో ఫలితాలను ఇస్తుందని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పనితీరును సైతం కేసీఆర్ మెచ్చుకునేవారని, అధికారంలో ఉన్నప్పుడు ఆయన నోట అభివృద్ధి మాటే తప్ప ఇతర మాటలు ఉండేది కాదని, అంజయ్య యాదవ్ సూచనలను సైతం కేసీఆర్ పరిగణలోకి తీసుకునేదని గుర్తు చేశారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును పార్టీ కార్యకర్తలు గుర్తిస్తూ ఎక్కడికక్కడ ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతీ కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కోటి రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

- గ్రామీణ, గిరిజన తాండాలకు మెరుగైన రవాణా సౌకర్యం
- వర్షాకాలంలో ఇబ్బందులు తీరనున్నాయి
- గ్రామీణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం : స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**మోమిన్‌పేట, జూన్ 17 (జనం సాక్షి):** మోమిన్‌పేట మండలం పరిధిలోని సుద్దోడుక్ తాండ నుంచి మిట్యా నాయక్ తాండ మీదుగా గుట్టమీద తాండ, లచ్చా నాయక్ తాండ వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం శంకుస్థాపన చేశారు. సుమారు రూ.1 కోటి వ్యయంతో నిర్మించనున్న ఈ రోడ్డు పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మారుమూల గ్రామాలు, గిరిజన తాండాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే సుద్దోడుక్ తాండ, మిట్యా నాయక్ తాండ, గుట్టమీద తాండ, లచ్చా నాయక్ తాండ ప్రజల రాకపోకలు సులభతరం అవుతాయని, చిరకాల వాంఛ నెరవేరుతుందని పేర్కొన్నారు.

వర్షాకాలంలో రోడ్డు పరిస్థితి సక్రమంగా లేక అనేక సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ రోడ్డు నిర్మాణంతో వారి బాధలు తీరిపోతాయని అన్నారు. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, అత్యవసర సేవలకు ఈ రహదారి ఎంతగానో ఉపయోగపడుతుందని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాదని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ ప్రాంతానికి బీటీ రోడ్డు మంజూరు చేసి పనులు ప్రారంభించినందుకు స్పీకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం లచ్చా నాయక్ తాండ, కోల్కొంద గ్రామాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. చంద్రన్‌పల్లి గ్రామ సర్పంచ్ కూతురు మృతి చెందిన విషయం తెలుసుకుని సర్పంచ్‌ను పరామర్శించారు. భూములు పేట గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాన్ని కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, తహసీల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో సృజన సాహిత్య, మండల పార్టీ అధ్యక్షులు మన్నే శంకర్ యాదవ్, సర్పంచులు చౌవాన్ లక్ష్మి రాజు, బసెట్టి విశాల సంగమేశ్వర్, శివకుమార్, సర్పంచుల సంఘం అధ్యక్షులు సురేందర్, నాయకులు నరోత్తం రెడ్డి, సుభాష్ గౌడ్, వేమారెడ్డి, సురేష్, ఆర్ఐ గోవర్ధన్, సిరాజుద్దీన్, మోతీలాల్, గిరి సింగ్, ఉపసర్పంచులు లక్ష్మి చరణ్, చంద్రయ్య, జైపాల్, బాలు సింగ్, తారాబాయి, తప్సీరామ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, యువకులు, మహిళలు, తండాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చిన్నప్పటి నుంచే విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**దేవనూర్ సర్పంచ్ రేణుకదేవి కిషన్ రావు**

**యాలాల జూన్ 17(జనంసాక్షి) :** చిన్నప్పటి నుంచే విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని దేవనూర్ సర్పంచ్ రేణుకదేవి కిషన్ రావు పేర్కొన్నారు.మండల పరిధిలోని దేవనూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల్లోచదవడం,రాయడం పట్ల ఆసక్తిని పెంపొందించి విద్యా నైపుణ్యాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణుకదేవి కిషన్ రావు పాల్గొని విద్యార్థులతో కలిశి వారిని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు గ్రామ పంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది,ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు,తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బంట్వారం రాష్ట్ర కోశాధికారిగా డా.సలాఉద్దీన్ నియామకం

**బంట్వారం జూన్ 17 (జనం సాక్షి) :** తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కోశాధికారిగా వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం బొప్పునారం గ్రామానికి చెందిన డా.యండి. సలాఉద్దీన్ (సలీం) నియమితులయ్యారు. హైదరాబాద్లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకముంచిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తెలంగాణ ఉద్యమ కళాకారులకు తక్షణమే ఉద్యోగాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బషీరాబాద్‌లో కంది విత్తనాల పంపిణీ

**బషీరాబాద్, జూన్ 17 (జనం సాక్షి);** బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో గ్రామ సర్పంచ్ వెంకటేష్ మహారాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటరాంరెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వం పంపిణీ చేసిన కంది విత్తనాలను రైతులకు అందజేశారు. బషీరాబాద్ మండల వ్యవసాయ అధికారిణి అనిత ఆధ్వర్యంలో కంది విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## విద్యార్థులకు క్రీడ సామాగ్రి పంపిణి చేసిన అధికారులు



**శామీర్ పేట్, జూన్ 17 (జనం సాక్షి) :** మేడ్చల్ –మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశాల మేరకు మూడుచింతలపల్లి తహసీల్దార్ గులాం ఇద్రీస్ సూచనలతో బుధవారం కేశవరం జెడ్పీ హైస్కూల్‌ను నాయబ్ తహసీల్దార్ తన సిబ్బందితో కలిసి సందర్శించారు. విద్యార్థులకు ఇచ్చిన హామీ మేరకు, వారి క్రీడా ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో కలెక్టర్ క్రికెట్ బ్యాట్‌లు, వికెట్లు, వాలీబాల్, రింగ్ బాల్స్ తదితర క్రీడా సామగ్రిని పాఠశాలకు అందజేశారు.క్రీడా సామగ్రిని అందుకున్న విద్యార్థులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ, జిల్లా కలెక్టర్ మను చౌదరికి తమ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మతీన్, జీపీఓలు శీల, మహేష్, కార్యాలయ సబార్డినేట్ సాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..జిల్లా పరిపాలన విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యతనిస్తూ, విద్యార్థుల సమగ్ర శారీరక, మానసిక మరియు వ్యక్తిత్వ వికాసానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.

# ప్రతి ఇంటికి కులాయి ద్వారా సురక్షితమైన త్రాగునీటిని అందజేస్తాం

**బాకారం జాగిర్ గ్రామ సర్పంచ్ ఎల్లని వెంకటేష్ గౌడ్**



**మొయినాబాద్, జూన్ 17, జనంసాక్షి:** గ్రామ ప్రజలకు ప్రతి ఇంటికి కులాయి ద్వారా సురక్షితమైన నీటిని అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రతిష్టాత్మకమైన పథకం జల్జీవన్ మిషన్ అని బాకారం జాగిర్ గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ తెలిపారు. బుధవారం మొయినాబాద్ మండల పరిధిలోని బాకారం జాగిర్ గ్రామపంచాయతీ పరిధిలో మిషన్ భగీరథ డీఈ హారిక, ఏఈలు వెంకటేశ్వర్లు, ప్రియదర్శిన,ఉప సర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి మరియు వార్డు సభ్యులతో కలిసి జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంచినీటి పథకం కింద జల్ జీవన్ మిషన్ పథకంపై గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జల్ జీవన్ మిషన్ ముఖ్య ఉద్దేశం ప్రతి ఇంటికి రోజుకు 50 లీటర్ల చొప్పున ఎల్పీడీసీ నాణ్యమైన తాగునీటిని అందించడమే లక్ష్యమని అన్నారు. ఈ పథకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధుల కోసం కేంద్ర బడ్జెట్ లో జల్ జీవన్ మిషన్ పథకం కోసం ప్రత్యేక నిధులు కేటాయించి. జల్ శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జల్ జీవన్ మిషన్ అమలవుతుందని వారు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు తాగునీటి సరఫరా వ్యవస్థను సుస్థిరం చేయడం, నీటి సంరక్షణ మరియు వర్షపు నీటి సేకరణ పరి ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు. బాకారం జాగిర్ గ్రామపంచాయతీ పరిధిలో దాదాపుగా 7వందల నల్ల కలెక్షన్ లు ఉన్నాయని, ప్రతి ఇంటికి నల్ల ద్వారా నీటిని అందించడం జరుగుతుందని వారు తెలిపారు. అలాగే గ్రామంలో ఎన్నో ఏళ్ల తరబడి ఉన్న వాటర్ ట్యాంక్ శిధిలావస్థకు చేరడంతో మిషన్ భగీరథ అధికారులను నూతన వాటర్ ట్యాంకులు నిర్మించాలని కోరారు. దానికి అధికారులు అనుకూలంగా స్పందించి. త్వరలో నూతన వాటర్ ట్యాంక్ ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరి, వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి, రాయనోళ్ల ఉపేందర్ యాదవ్, బంధి అనిల్ కుమార్, కొండకల్ల రవి, మడి దినేశ్ రెడ్డి, పీ.రాఘవరెడ్డి, కొండకల్ల శ్రీకాంత్, కొండకల్ల మహేందర్, కరోబర్ జగన్నాథ్, మిషన్ భగీరథ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మృతిచెందిన జర్నలిస్టు కుటుంబానికి మీడియా అకాడమీ ఆర్థిక సాయం

### రూ. 1 లక్ష చెక్కు అందజేస్తున్న మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**తలకొండపల్లి జూన్ 17(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో గతంలో పాత్రికేయులుగా పనిచేస్తూ మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు.బుధవారం హైదరాబాదులోని మీడియా అకాడమీ కార్యాలయంలో చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల జర్నలిస్టుగా పనిచేస్తూ మృతి చెందిన తక్కలపల్లి రాజేందర్ కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.తలకొండపల్లి మండలంలో మెట్రో ఈవినింగ్ లో రిపోర్టర్గా పనిచేస్తున్న తక్కల్లపల్లి రాజేందర్ ఈ సంవత్సరం జనవరిలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందాడు.జర్నలిస్టు కుటుంబానికి అందజేస్తున్న సంక్షేమ పథకంలో భాగంగా అతని సహచరి తక్కల్లపల్లి రమాదేవి,కి ఒక లక్ష రూపాయలు చెక్కును అందజేశారు.వారి ఇద్దరి కుమారులకు ఈ నెల నుంచి చదువుల కోసం ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున, ప్రతినెల రూ2 వేలు,భార్యకు ప్రతినెల రూ,3 వేలు పెన్షన్ అందజేయనున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.భవిష్యత్తులో జర్నలిస్టులకున్న సమస్యలను తీర్చేందుకు అకాడమీ కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,మీడియా నాయకులు అశోక్, బాధితురాలు తక్కల్లపల్లి రమాదేవి,కుమారుడు జస్వంత్,తలకొండపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దరువుల శంకర్,తలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు డేవిడ్ తదితరులు ఉన్నారు.

# గుర్రంగూడా అటవీ భూమిలో వినాయక పత్రివనం

### నక్షత్ర వనం ఏర్పాటు చేయాలి మధుయాష్కి గౌడ్‌కు జాగృతి అభ్యుదయ సంఘం వినతి



**హయత్ నగర్, జూన్ 17 (జనం సాక్షి) :**
ఎల్బీనగర్ నియోజకవర్గం గుర్రంగూడ లోని 116 ఎకరాల అటవీ శాఖ భూమిలో 21 రకాల వినాయక పత్రి మొక్కలతో కూడిన "వినాయక పత్రివనం"తో పాటు 12 రాశులకు సంబంధించిన 27 నక్షత్రాల ఔషధీయ మొక్కలతో "నక్షత్ర వనం" ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జాగృతి అభ్యుదయ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మాజీ పార్లమెంట్ సభ్యులు, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మధుయాష్కి గౌడ్‌కు జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ మాట్లాడుతూ హిందువులు ప్రతి ఏడాది భక్తి శ్రద్ధలతో నిర్వహించే వినాయక చవితి పండుగలో గణపతిని 21 రకాల ఔషధ గుణాలు కలిగిన పత్రితో పూజించడం ఆనవాయితీ అని తెలిపారు. అయితే ఆ 21 రకాల పత్రిలో చాలా వరకు మొక్కలు ప్రస్తుతం నగర ప్రజలకు అందుబాటులో లేవని పేర్కొన్నారు. అలాగే ప్రతి వ్యక్తి జన్మరాశి, జన్మ నక్షత్రానికి అనుసంధానమైన మొక్కలు శాస్త్రోక్తంగా ఉన్నప్పటికీ, వాటిలో చాలా మొక్కలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గుర్రంగూడ అటవీ భూమిలో 21 రకాల వినాయక పత్రి మొక్కలను, 27 నక్షత్రాలకు సంబంధించిన ఔషధీయ వృక్షాలను పెంపొందించి ప్రత్యేక వనంగా అభివృద్ధి చేయాలని కోరారు.ఇలాంటి వనాల ఏర్పాటు ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందడమే కాకుండా ప్రజల్లో ఔషధీయ మొక్కలపై అవగాహన పెరుగుతుందని, హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణం అందుబాటు లోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్. రెడ్డి డివిజన్ మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న, బి.ఎన్. రెడ్డి, సాహెబ్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మకుటం సదాశివుడు, పి. గణేష్ రెడ్డి, విద్యారెడ్డి, రాము, దేరింగుల కృష్ణ, నందకిషోర్, స్వర్ణ, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# డీఈవో వెంకటేశ్వర్లును కలిసిన తెలంగాణ పీడీ, పీఈటీ సంఘం నాయకులు



**ఇబ్రహీంపట్నం , జూన్ 17 (జనం సాక్షి ):** రంగారెడ్డి జిల్లా నూతన విద్యాధికారి (డీఈవో)గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లుని తెలంగాణ రాష్ట్ర పీడీ, పీఈటీ సంఘం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాబేర్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు డీఈవో ని కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు డీఈవో కి సంఘం తరఫున నూతన డైరీని అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలల్లో వ్యాయామ విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, క్రీడల పురోగతికి ప్రత్యేక తోడ్పాటు అందించాలని వారు కోరారు. ముఖ్యంగా ఈ విద్యా సంవత్సరంలో నిర్వహించబోయే పాఠశాల స్థాయి క్రీడల పోటీలకు విద్యాశాఖ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

**సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతా:**
డీఈవో వ్యాయామ ఉపాధ్యాయుల వినతిపై డీఈవో సానుకూలంగా స్పందించారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. వ్యాయామ విద్య ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన చొరవ తీసుకుంటానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాబేర్, జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ రామచంద్రుడు, సంఘం ముఖ్య నాయకులు అబ్దుల్లా, భాస్కర్, యాదమ్మ, ఆనంద్ బాబు, మహిపాల్, జావిద్, రాథోడ్, దశరథ్, కృష్ణ, అమృత, తిరుపతి, రమేష్, కృష్ణ రెడ్డి, శేఖర్, శ్రీనివాస్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# గాజీపూర్‌లో ఘనంగా 'అమ్మ మాట - అంగన్వాడి బాట'

- **అంగన్వాడి కేంద్రం సద్వినియోగం చేసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం: సర్పంచ్ హేమలత**



పెద్దేముల్ జూన్ 17(జనంసాక్షి) మండల పరిధిలోని గాజీపూర్ గ్రామం ఒకటో నంబర్ అంగన్వాడీ కేంద్రంలో 'అమ్మ మాట – అంగన్వాడి బాట' కార్యక్రమాన్ని బుధవారం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ హేమలత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హేమలత మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఒకటో నంబర్ అంగన్వాడీ టీచర్ జహంగీర్ బేగం మాట్లాడుతూ.. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి అంగన్వాడీ కేంద్రాల్లో కల్పిస్తున్న పూర్వ ప్రాథమిక విద్య ఎంతో దోహదపడుతుందన్నారు. తల్లులు తమ పిల్లలను క్రమం తప్పకుండా కేంద్రాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెండో నంబర్ అంగన్వాడీ కేంద్రం టీచర్ బీబీ, అంగన్వాడీ ఆయాలు, స్థానిక తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

# తుంకుంటలో జరిగిన దాడి కేసులో ఆరుగురు నిందితుల అరెస్టు, రిమాండ్

**శామీర్ పేట్, జూన్ 17 (జనం సాక్షి) :** తుముకుంట గ్రామంలోని శివాలయం సమీపంలో జరిగిన దాడి ఘటనలో షామీర్‌పేట్ పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా రిమాండ్ విధించారు.
నిందితులు కత్తి మహేష్, కత్తి శంకర్, సంకిలి గణేష్, కత్తి వినయ్, కొలారి సచిన్, పరంది అరుణ్ కుమార్ మరో నిందితుడు నాగులుతో కలిసి మద్యం సేవించి ఫిర్యాదుదారుడి ఇంటి వద్ద గొడవకు దిగడంతో పాటు ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి రాళ్లతో దాడి చేసి తీవ్ర గాయాలు కలిగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితుడిని రక్షించేందుకు వచ్చిన కుటుంబ సభ్యులపై కూడా దాడి చేసి బెదిరింపులకు పాల్పడినట్లు కేసు నమోదైంది.ఫిర్యాదు మేరకు షామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితులపై చట్ట పరమైన చర్యలు చేపట్టారు. ఆరుగురు నిందితు లను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరు పరచగా రిమాండ్ విధించబడింది. పరారీలో ఉన్న మరో నిందితుడు నాగులును పట్టుకునేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.ప్రజా శాంతి భద్రత లకు భంగం కలిగించే విధంగా రౌడీయిజం, మద్యం మత్తులో అల్లర్లు, దౌర్జన్యాలు, బెదిరింపులు, అక్రమ ప్రవేశాలు, దాడులు లేదా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటా మని శామీర్ పేట్ పోలీసులు హెచ్చరించారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకుల కుటుంబాలను పరామర్శించిన విఠల్ రెడ్డి

**యాలాల జూన్ 17(జనంసాక్షి) :** యాలాల మండలం హాజీపూర్ మాజీ సర్పంచ్ మల్లేష్, విశ్వనాథపూర్ శ్రీనివాస్ రెడ్డి, పగిడ్యాల బసిరెడ్డి, ముద్దాయిపేట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జంగం మునేష్ తల్లి జంగం పుష్పమ్మా ను పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి

యాలాల, జూన్ 17( జనంసాక్షి) నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి లబిస్తుందని సర్పంచ్ సిహెచ్. శివయ్య పేర్కొన్నారు. బుధవారం యాలాల మండల కేంద్రంలోని రైతు వేదికలో కందుల విత్తనాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిహెచ్. శివయ్య అధ్యక్షత వహించారు. అగ్రికల్చర్ ఆఫీసర్ శ్వేత రాణి రైతులకు సబ్సిడీపై అందజేస్తున్న కందుల విత్తనాల గురించి వివరించారు. నాణ్యమైన విత్తనాలు వాడటం వల్ల దిగుబడి పెరుగుతుందని, సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శోభ రాజు రెడ్డి, 10వ వార్డ్ సభ్యుడు గడ్డం బస్వారాజ్ గౌడ్, 6వ వార్డ్ సభ్యుడు శేఖర్, కార్యదర్శి హైమద్‌తో పాటు బూర్గుపూరి నర్సిములు, బాలు, శివ కుమార్, కిషన్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో రైతులు హాజరై విత్తనాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ సిహెచ్. శివయ్య మాట్లాడుతూ "రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఖరీఫ్ సీజన్‌కు ముందే నాణ్యమైన విత్తనాలు అందించడం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అందరు వీటిని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.

# పేదవారికి మెరుగైన వైద్యం కోసర ఎల్వోసీని సద్వినియోగ పరుచుకోవాలి

**నిజాంపేట్ జూన్ 17 (జనం సాక్షి) :** పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రత్యేక చొరవతో సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ కింద 131కుత్బుల్లాపూర్ డివిజన్ వాజ్ పేయ్ నగర్ కి చెందిన కట్టా సాయికుమార్ తండ్రి కే. శ్రీనివాస్ 2. లక్షలు, ఛండా చంద్రశేఖర్ తండ్రి లేట్ సీహెచ్. నారాయణ 1. లక్ష 130 – సుభాష్ నగర్ డివిజన్ సూరారం రాజీవ్ గృహకల్ప కు చెందిన షేక్ నన్నే సాహెబ్ తండ్రి ఉన్నండు సాహెబ్ 2.లక్షలు, నిజాంపేట్ సర్కిల్ – బత్తుల రజని భర్త బి. సత్యనారాయణ 3.లక్ష మంజూరు చేయించిన సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ పత్రాలను ఆయా డివిజన్లకు చెందిన నాయకులు బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యాలయంలో లబ్ధిదార కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నియోజకవర్గంలో ప్రతీ పేదవారికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రజా సేవకై పనిచేసే నాయకులు మన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అని అన్నారు. కావున అర్హులైన ప్రతీ పేదవారు మెరుగైన వైద్యం కోసం ఎల్వోసీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, పోలే శ్రీకాంత్, దేవరకొండ శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, కొత్త నరసింహారెడ్డి, నల్ల వేణు, రాజు గౌడ్, లలితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి చిన్నారులకు యూనిఫామ్స్ అందజేత



**బొంరాస్ పేట,(జనం సాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ళ అంగన్వాడీ-2 కేంద్రంలో బుధవారం ప్రభుత్వం తరఫున అందజేసిన ఉచిత యూనిఫామ్స్ ముఖ్య అతిథులుగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, సర్పంచ్ బందెయ్య హాజరై చిన్నారులకు అందజేశారు.అంగన్వాడీల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్, ఈసీడీ మమత , పల్లెదవ ఖానా వైద్యాధికారి డా.అక్షయ్, ఏఎన్ఎం పుష్పలత,అంగన్వాడీ టీచర్లు సుజాత,గౌసియా బేగం,ఆశా వర్కర్ అనురాధ,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో ఘనంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు





- డివిజన్‌వ్యాప్తంగా బీఆర్ఎస్ సేవా కార్యక్రమాలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, రోగులు-విద్యార్థులకు పండ్ల పంపిణీ
- పేద మహిళలకు చీరలు, దివ్యాంగులకు అండ
- ఉత్సాహంగా నిర్వహించిన జన్మదిన వేడుకలు

**అల్వాల్, జూన్ 17 (జనం సాక్షి):** మల్కాజ్‌గిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం అల్వాల్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు విస్తృత సేవా కార్యక్రమాలు చేపట్టారు. అల్వాల్‌లోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో జరిగిన కార్యక్రమాలతో డివిజన్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి, నేమూరి శ్రీధర్ గౌడ్, శోభన్‌బాబు, లింగారెడ్డి, మార్షల్ రాజు, మహేష్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు అరవింద్ ఆధ్వర్యంలో పవన్ ఆటిజం స్కూల్‌లోని దివ్యాంగ విద్యార్థులకు పండ్లు, బ్రెడ్డు, కోడిగుడ్లు పంపిణీ చేశారు. వెంకటాపురంలో నేమూరి శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు అందజేశారు. మహిళా గ్రూప్ అధ్యక్షురాలు వీణ సుధేష్ ఆధ్వర్యంలో స్థానిక పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

కానాజీగూడ చౌరస్తా, ఓల్డ్ అల్వాల్ ప్రాంతాల్లోనూ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ సవిత అనిల్‌కిషోర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఓల్డ్ అల్వాల్ రామాలయ మండపంలో నందికంటి శ్రీధర్, నేమూరి శ్రీధర్ గౌడ్, నరేందర్‌రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పేరిట ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.



## మోమిన్ పేట తహసిల్దార్‌ను సన్మానం చేసిన దుర్గం చెరువు వెల్ చాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు

**మోమిన్ పేట జూన్ 17 (జనం సాక్షి) :** మోమిన్ పేట ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ ఎండి మునీరుద్దీన్ దుర్గం చెరువు వెల్ చాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మునీరుద్దీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో శాలువలతో సన్మానం చేశారు, ఈ సందర్భంగా ప్రజా సమస్యలు పరిష్కారానికి రాజకీయాల కతీతంగా సహకారం అందించాలని కాంగ్రెస్ నాయకులు ఆయనను సూచించారు, ఈ కార్యక్రమంలో దుర్గం చెరువు సర్పంచ్ భర్త మోహన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గౌండ్ల సత్యనారాయణ గౌడ్ వెల్చాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు బావోజి విజయ్ కుమార్ ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు

# బడి బాటపై మూఢనమ్మకాల నీడ

- జ్ఞాన దీపం ముందు మూఢనమ్మకాల ముసురు
- రెండవ రోజున తరగతి గదుల్లో కనిపించని చిన్నారుల సందడి
- చంద్రుడి చీకటికి విద్యతో ఏమిటి సంబంధం?
- ఏఐ యుగంలోనూ అజ్ఞానానికి లొంగిన మనస్తత్వం

**బంట్వారం జూన్ 17 (జనం సాక్షి) :** పిల్లల చేతుల్లో పుస్తకాలు ఉండాల్సిన రెండవరోజున, కూడా కొందరి మనసుల్లో మాత్రం 24 గంటలు అమావాస్య నీడలు ముసురుకున్నాయి. జ్ఞాన ద్వారాలు తెరుచుకున్న వేళ, మూఢనమ్మకాల తాళాలు చిన్నారుల అడుగులను బడి గుమ్మం వద్దే ఆపేశాయి. చంద్రుడు కనిపించకపోవడం ప్రకృతి సహజమైన ఖగోళ ఘటన మాత్రమే అయినా, దానిని అశుభానికి ప్రతీకగా భావించడం విద్యా వెలుగుపై అజ్ఞానపు మబ్బులు కమ్ముకున్న దుస్థితిని గుర్తు చేసింది. అక్షరమే అంధకారాన్ని పారద్రోలే శక్తి అని చెబుతూనే, అదే అక్షరానికి అమావాస్య పేరుతో అడ్డుకట్ట వేయడం సమాజం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అంశంగా మారింది.

**అమావాస్య గెలిచిందా.. అక్షరం ఓడిందా?..**

వేసవి సెలవుల తర్వాత పిల్లల కేరింతలతో కళకళలాడాల్సిన పాఠశాల ప్రాంగణాలు సోమవారం ఆశించిన సందడిని చూడలేకపోయాయి. బడి గంట మోగినా, బుడిబు డి అడుగులు మాత్రం తరగతి గదుల వైపు సాగలేదు. కారణం ఒక్కటే.. సోమవారం మంగళవారం రోజు అమావాస్య కావడం. పిల్లల భవిష్యత్తుకు వెలుగులు నింపాల్సిన రోజునే తల్లిదండ్రులు చీకటి భావనలకు బందీలయ్యారు. పోయి పోయి అమావాస్య రోజున బడికి పంపాలా అంటూ పిల్లలను ఇంటి గడప దాటనివ్వలేదు. ఫలితంగా విద్యాల యాల ఆవరణలో ఉండాల్సిన సందడి అరకొర హాజరుతో వెలవెలబోయింది.

**చంద్రుడు కనిపించకపోతే జ్ఞానం కనిపించదా?..**

అమావాస్య అనేది ప్రకృతిలో సహజంగా జరిగే ఖగోళ సంఘటన మాత్రమే. భూమి, చంద్రుడు, సూర్యుడు ఒక నిర్దిష్ట స్థానంలో ఉండటంతో చంద్రుడు మనకు కనిపించని రోజును అమావాస్యగా పిలుస్తారు. దానికీ శుభానికీ, అశుభానికీ, విద్యకీ, విజ్ఞానానికీ ఎలాంటి సంబంధం లేదని శాస్త్రం స్పష్టంగా చెబుతోంది. కానీ శాస్త్రాన్ని నేర్పే పాఠశాలలకే పిల్లలను పంపకుండా ఉండటం విరుద్ధమైన పరిస్థితిని తలపిస్తోంది. ఒకవైపు కృత్రిమ మేధస్సు ప్రపంచాన్ని మార్చేస్తుంటే, మరోవైపు అమావాస్య పేరుతో పిల్లలను ఇంట్లో కూర్చోబెట్టడం ఆలోచింపజేస్తోంది. చంద్రుడి చీకటి కంటే మనసులోని అజ్ఞానమే సమాజాన్ని ఎక్కువగా వెనక్కి లాగుతుందనే విషయం గుర్తించాల్సిన అవసరం ఉంది.

**మూఢనమ్మకాల బంధం తెంచాల్సిందే..**

మూఢనమ్మకాలను పారద్రోలే శక్తి విద్యకు ఉంది. అలాంటి విద్యనే మూఢనమ్మకాలతో ముడిపెట్టడం సమాజ పురోగతికి మంచిది కాదు. పాఠశాలకు వెళ్లే రోజు, చదివే పుస్తకం, నేర్చుకునే పాఠానికి మంచి చెడు రోజుల ప్రమాణాలు ఉండవు. పిల్లలకు శాస్త్రీయ దృక్పథాన్ని నేర్పాల్సిన పెద్దలే ఇలాంటి భావనలకు లోనైతే తదుపరి తరానికి తప్పు సందేశం వెళ్తుంది. బడి గుమ్మం దాటే ప్రతి అడుగు భవిష్యత్తు వైపు పడే అడుగు అని గుర్తించాలి. అమావాస్య రోజు బడికి పంపితే ఏమీ జరగదు, కానీ అజ్ఞానం పేరుతో పంపకపోతే పిల్లల మనసుల్లో శాస్త్రీయ ఆలోచనలకు మాత్రం గాయం మిగులుతుందనే విషయాన్ని సమాజం గ్రహించాల్సిన సమయం ఆసన్నమైంది.

## అందుబాటులో 175 మినీ కిట్స్

**బంట్వారం జూన్ 17 (జనం సాక్షి) :** బంట్వారం మండలంలో ఎఫ్ఎస్ఎం (ఫుడ్ సేఫ్టీ మిత్ర) పథకం లో భాగంగా టీడీఆర్-59 రకం కంది విత్తనాలు (మినీ కిట్స్) అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ కోట్పల్లి ఏఓ కరుణాకర్రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఒక్కో కిట్ నాలుగు కేజీలు ఉంటుందని రెండెకరాలకు సరిపో తుందన్నారు. పంటకు జియో ట్యాగింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. కిట్స్ పొందే రైతులు పట్టా పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు, ఫోన్ నం బర్ తప్పని సరిగా అందజేయాలన్నారు. ప్రస్తుతం 175 మినీ కిట్స్ అందేబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తిగల రైతులు క్లసర్ల వారీగా ఏఈఓలను సంప్ర దించాలని ఆయన సూచించారు.

# పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

### నక్కర్త మేడిపల్లిలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**యాచారం, జూన్ 17 (జనం సాక్షి ):** మండల పరిధిలోని నక్కర్త మేడిపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం గ్రామంలో పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో యాచారం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మోటె శ్రీశైలం ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఈ చెక్కులను అందజేశారు.గ్రామానికి చెందిన లిక్కి లక్ష్మమ్మకు 36,000, మక్కపల్లి రవీందర్‌కు 25,000, బేత బౌరమ్మకు 18,000 విలువ గల చెక్కులను నాయకులు చేతులమీదుగా లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మోటె శ్రీశైలం మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్య, అత్యవసర అవసరాల కోసం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని, సీఎంఆర్ఎఫ్ నిధులను త్వరితగతిన మంజూరు చేయిస్తూ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముచర్ల సుగుణ సంపత్, ఉప సర్పంచ్ దెంది మధుకర్ రెడ్డి, వార్డు మెంబర్ ఆడాల శ్రీకాంత్, గ్రామ పార్టీ అధ్యక్షులు కందుకూరి బాలరాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముంత గణేష్ పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకులు బేత జంగయ్య, బన్నే జంగయ్య, కలకొండ మల్లేష్, నల్లోల చంద్రయ్య, గోదాస్ రవి, నల్లోల గణేష్, జక్కర్థ మధు, నల్లోల జగన్, బేత బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ అభివృద్ధికి మరింత వేగం

- భరత్‌నగర్ బురుజు గల్లిలో రూ.1.26 కోట్లతో సీసీ రోడ్డు పనుల పరిశీలన



ఉప్పల్, జూన్ 17 (జనంసాక్షి): ఉప్పల్ డివిజన్‌ను అన్ని మౌలిక వసతులతో కూడిన ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఉప్పల్ డివిజన్ పరిధిలోని భరత్‌నగర్ బురుజు గల్లిలో రూ. 1.26 కోట్ల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని పరిశీలించిన రజిత పరమేశ్వర్ రెడ్డి, ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. డివిజన్‌లోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఉప్పల్ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని మౌలిక వసతుల పనులను చేపట్టి ఉప్పల్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని అన్నారు. చేపడుతున్న ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. స్థానికులు కూడా అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, కాలనీలో రహదారి సమస్యలు పరిష్కారమవుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుడుగు నవీన్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, మేకల రామ్ రెడ్డి, జిత్తు, మేకల మధుసూదన్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, రాఘవేంద్ర, హనుమంత్, గుండాల అనిల్ రెడ్డి, మునుగొండ జగన్, సోమ్ బాలమణి, నక్క పార్వతమ్మ, బబ్బురావు, మోత్కూరి శ్రీహిత్ బాబీ, కొత్త వంశీ, గొండి ప్రశాంత్ రెడ్డి, దీపక్ గౌడ్, నవీన్ గౌడ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

### డాక్టర్ రవీంద్ర యాదవ్

**కొడంగల్, జూన్ 17 (జనంసాక్షి):** దివ్యాంగులు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని డాక్టర్ రవీంద్ర యాదవ్ కొడంగల్ ఏపీఎం గోపాల్ అన్నారు.బుధవారం కొడంగల్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న దివ్యాంగుల పునరావాస కేంద్రంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారి సహకారంతో దివ్యాంగులకు స్వయం ఉపాధి పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ రవీంద్ర యాదవ్, కొడంగల్ ఏపీఎం గోపాల్ హాజరై కార్యక్రమంలో భాగంగా అర్హులైన దివ్యాంగులకు స్వయం ఉపాధి కోసం రూ.25,000 విలువైన "సీడ్ గ్రాంట్" మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు వెంకటేష్ ,సాయి శంకర్ రెడ్డి, భాను మాట్లాడుతూ దివ్యాంగులకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల గురించి వివరించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ సి ,సీసీ మోనమ్మ, మంగమ్మ లక్ష్మి,వివిధ గ్రామాల దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ జన్మదిన వేడుకలు

### 'టీం హైదరాబాద్' ఆధ్వర్యంలో ఘనంగా సేవా కార్యక్రమాలు

**హైదరాబాద్ (జనంసాక్షి) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివాసంశెట్టి సుభాష్ (అన్నయ్యా) జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, జూన్ 17వ తేదీన 'టీం హైదరాబాద్' ఆధ్వర్యంలో పలు వినూత్న సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అన్నయ్యాపై ఉన్న అభిమానాన్ని చాటుకుంటూ, సమాజానికి ఉపయోగపడేలా ఈ రోజంతా వివిధ సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 10:00 గంటలకు బుక్స్ పంపిణీ: హైదరాబాద్‌లోని రంగారెడ్డి నగర్ గవర్నమెంట్ స్కూల్‌లో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది మధ్యాహ్నం 12:00





గంటలకు కేక్ కటింగ్: అభిమానులు, నాయకులు మరియు కార్యకర్తల సమక్షంలో మంత్రి గారి జన్మదిన వేడుకల కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. మధ్యాహ్నం 12:30 గంటలకు అన్నదాన కార్యక్రమం: శ్రీ రాజరాజేశ్వరి అనాధాశ్రమంలోని వృద్ధులకు ఆకలి తీర్చేందుకు ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు " వాసంశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు

# అనాథ ఆడబిడ్డల విద్యకు భరోసా ఉప్పల ఆశ్రమ విద్యాలయం

**తలకొండపల్లిలో రూ.10 కోట్లతో ఆధునిక సౌకర్యాలతో నిర్మాణం**

**6 నుంచి ఇంటర్ వరకు ఉచిత విద్య**

**నేడు ప్రారంభించనున్నట్లు తెలిపిన రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా**



కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆరు మండలాల్లో రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా వినూత్నమైన పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు.వీటన్నిటితోపాటు కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తల్లిదండ్రులు లేని అనాథ ఆడబిడ్డలు,నిరుపేద బాలికలకు ఉచితంగా ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో తలకొండపల్లి ఎక్స్ రోడ్డు చౌరస్తాలో ఉప్పల చారిటేబుల్ ట్రస్ట్ సౌజన్యంతో రూ,10 కోట్లు ఖర్చు చేసి అన్ని సౌకర్యాలతో కూడిన ఉచిత ఆశ్రమ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని నిర్మించారు.ఈ ఆశ్రమ పాఠశాలను ఈ నెల 18న గురువారం ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

తలకొండపల్లి జూన్18(జనంసాక్షి):

### నిరుపేద ఆడబిడ్డలకు ఉచిత విద్య

అనాథ ఆడబిడ్డల జీవితాలను బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దాలనే తపనతో ఉప్పల ఆశ్రమ విద్యాలయంలో అత్యాధునిక సౌకర్యాలతో నాణ్యమైన ఉచిత విద్యను అందించనున్నట్లు ఉప్పల వెంకటేష్ తెలిపారు.డిజిటల్ క్లాస్ రూమ్స్,అత్యంత సురక్షితమైన వాతావరణం,ఉచిత వసతి భోజన సౌకర్యాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాఠ్యాంశాల బోధన,నిరంతర పర్యవేక్షణతో కూడిన ఇంగ్లీష్ మీడియం విద్యను అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది నుంచి తరగతులు ప్రారంభించేందుకు ఇప్పటికే విద్యార్థులను పాఠశాలలో చేర్చుకుంటున్నామని, ఇదివరకే దాదాపు 300 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందినట్లు తెలిపారు.

### పేదల విద్యకు ఎంతైనా ఖర్చు చేస్తాం

అనాథ బాలికల విద్యాభ్యాసం అందించేందుకు



ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంత ఖర్చైనా భరిస్తామని తెలిపారు.పేదరికం విద్యకు అడ్డుకాకూడదనే లక్ష్యంతో ఉచిత విద్యను అందిస్తున్నామని అన్నారు.పేదల బ్రతుకులను మార్చేది చదువుకు మాత్రమే సాధ్యమవుతుందని, అందుకు ఈ ఉచిత ఆశ్రమ పాఠశాలను అనాథ బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### నియోజకవర్గవ్యాప్తంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలు

కరోనా మహమ్మారి సమయంలో ప్రజలకు ఉచితంగా ఆరోగ్య కిట్లను అందించడంతోపాటు నిరుపేదల ఇండ్ల నిర్మాణం,ఉచిత మెడికల్ క్యాంపుల నిర్వహణ,మరణించిన పేదల కుటుంబాలకు దహన సంస్కారాల నిమిత్తం రూ,3 వేలు ఆర్థిక సహాయం,పేదల విద్యాభ్యాసం కొరకు ఆర్థిక సహాయం,ఉచిత అంబులెన్స్,ఆలయాల నిర్మాణాలకు విరాళాలు,మంచి నీటి శుద్ధి కేంద్రాలు,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ డ్రస్సులు,వంటి అనేకమైనటువంటి సేవలను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరంతరం అందిస్తున్నామని తెలిపారు.